10/8/21

ప్రజాశక్తి

# 16 నుంచి ఇంటర్ తరగతులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఈ నెల 16 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి వి.రామకృష్ణ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జులై 12 నుంచి ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతులు జరుగుతున్నాయని తెలిపారు ఈ నెల 16 నుంచి తరగతి గదిలో బోధించేందుకు విద్యాశాఖ మంత్రి అనుమతులు ఇచ్చారని పేర్కొన్నారు. తరగతుల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్ని జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్‌ను ఆదేశించారు. కరోనా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.



10/8/21

## క్లుప్తంగా

# 16 నుంచి ఇంటర్ సెకండియర్ తరగతులు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని వివిధ యాజమాన్యాల్లోని జూనియర్ కాలేజీల్లో ఇంటర్మీడియెట్ సెకండియర్ తరగతులను ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు ఇంటర్మీడియెట్ బోర్డు కార్యదర్శి వి.రామకృష్ణ తెలిపారు. కాలేజీల ప్రిన్సిపాళ్లు కోవిడ్ ప్రోటోకాల్ నిబంధనలను అనుసరించి తరగతుల నిర్వహణకు వీలుగా జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. గత నెల 12వ తేదీ నుంచి సెకండియర్ విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతులను బోర్డు నిర్వహిస్తోంది. ప్రస్తుతం విద్యాసంస్థలను తెరిచేందుకు ప్రభుత్వం నుంచి ఆమోదం లభించిన నేపథ్యంలో జూనియర్ కాలేజీల్లోనూ తరగతి గది బోధనను చేపట్టేలా బోర్డు ఏర్పాట్లు చేస్తోంది. కోవిడ్ కారణంగా పరీక్షలు నిర్వహించనందున గత ఏడాది ఫస్టియర్ విద్యార్థులందరినీ ఇంటర్మీడియెట్ బోర్డు మినిమమ్ పాస్ మార్కులతో ఉత్తీర్ణులుగా ప్రకటించిన సంగతి తెలిసిందే. 5.12 లక్షల మంది విద్యార్థులు ఇప్పుడు సెకండియర్ తరగతులకు హాజరుకానున్నారు.